క్లుప్తంగా

బహిరంగ క్షమాపణ చెప్పాలి

చౌటుప్పల్ : మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను దూషిస్తూ మాట్లాడిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన అయోధ్యయాదవ్ హెచ్చరించారు. గురువారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండి మంత్రిని పెండ పిసికే వాడంటూ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పని పక్షంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం చేస్తామన్నారు. సమావేశంలో గార్దుల లింగస్వామి, గోపి లింగస్వామి, గోపాల్, గోలి నర్సింహ, మచ్చ బాల మల్లేష్, గుండెబోయిన అయిలయ్య, గుడ్డెటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

13న రౌండ్ టేబుల్ సమావేశం

భువనగిరిటౌన్ : ఈ నెల 13న నేతమోత పద్మశాలీ పోరాట సమితి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వంచనున్నట్లు నేతమోత వ్యవస్థాపక కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్‌నేత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

బీబీనగర్ : మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామంలో రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు పోలీస్ కళా జాగృతి బృందం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యుగేంధర్ సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ భార్గవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా కేంద్రం ప్రారంభం



యోగా శిక్షణలో విద్యార్థులు

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం గురువారం ఉచిత యోగా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జిట్టా సుధాకర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జూలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాకరీ రేణుక నర్సింగ్, ఎంపీటీసీ శంకరమ్మ కిష్టయ్య, ఉప సర్పంచ్ హంస బాలరాజు, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, సర్పంచ్ తలబోయిన గణేష్‌యాదవ్, పీహెచ్‌సీ వైద్యులు యాదగిరి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు సన్మానం



విద్యార్థినులను సన్మానిస్తున్న నాయకులు

మోత్కూరు : పదవ తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తమ జీపీఏ సాధించిన మోత్కూరులోని సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థినులు ఎం.డీ.జిబా (9.7), ఎండీ.సమ్రా (9.5)ను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, నాయకులు కొప్పుల కరుణాకర్‌రెడ్డి, కారుపోతుల శ్రీనివాస్, జినుకల కనకయ్య, కారుపోతుల వెంకన్న, పట్టూరి అంజయ్య, అన్నెపు నర్సింహ, మెంట సురేష్, బందెల రవి, శ్రీనాథ్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు మర్రి అనిల్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్‌లు పసల విజయ, మరియన్న పాల్గొన్నారు.

ఎస్ఐ నాగరాజుకు..

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజును గురువారం పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గనగాని మాధవి, గౌడ యువజన సంఘం రాష్ట్ర నాయకుడు గనగాని మల్లేశం గౌడ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి కూలర్ల బహూకరణ

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ని తహసీల్దార్ కార్యాలయానికి గురువారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ కూలర్లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కూలర్లను బహూకరిస్తున్న తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్

ఆ మలుపులు.. ప్రమాదాలకు కేంద్రాలు

- ప్రమాదకరంగా రహదారులు
- మూల మలుపుల వద్ద కానరాని హెచ్చరిక బోర్డులు
- వాహనదారులకు తప్పని తిప్పలు



మెట్టు మైసమ్మ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో..

బొమ్మలరామారం : మండలంలోని పలు రహదారులపై ఉన్న మూల మలుపులు ప్రమాదాలకు పిలుపులుగా మారాయి. మూలమలుపులు గమనించక ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కొందరు క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఈ రహదారులపై ప్రయా ణం అంటేనే వాహనదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది.

మలుపుల వద్దే ఎక్కువ ప్రమాదాలు..

మలుపులవద్దే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద గతంలో ఇబ్రహీం పట్నం శ్రీ హిందూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులు సంఘటన స్థలంలోనే మృతి చెందగా ఒక విద్యార్థి మార్గమధ్యలో మృతి చెందాడు. మరొకరి తీవ్ర గాయాలయ్యాయి. కొత్త రంగాపూర్ గ్రామ సమీపంలో, చెరువు వద్ద, పెద్ద పర్వతాపూర్ గ్రామ పరిధిలోని మెట్టు మైసమ్మ చౌరస్తా వద్ద, రామకృష్ణా వానప్రస్థ ఆశ్రమం ఎదుట గల మూల మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పలుమార్లు కార్లు, లారీలు అదుపుతప్పి పల్టీలు కొట్టిన సంఘటనలు ఉన్నాయి. నాగినేనిపల్లి దుర్గమ్మ ఆలయం వద్ద మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది.

మలుపుల వద్ద కానరాని హెచ్చరిక బోర్డులు

మూల మలుపుల వద్ద నిత్యం ప్రయాణించే ప్రయాణికులు ప్రమా దాల బారిన పడుతున్నారు. అయినా మూల మలుపులు ఉన్న చోట ప్రమాద సూచికలు గానీ హెచ్చరిక బోర్డులు గానీ ఏర్పాటు చేయలేదు. అవసరం ఉన్న చోట స్పీడు బ్రేకర్స్ ఏర్పాటు చేస్తే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది. పంచా యతీ రాజ్ అధికారులు, ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆ మూల మలుపుల వద్ద ప్రమాదంగా ఉన్న ముండ్ల పొదలను తొలగించాలని, ఆ మలుపుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



ప్రమాదకర మూల మలుపుల వద్ద అధికారులు ప్రమాద సూచికలతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి మరమ్మతులు చేయాలి. ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి. యాక్సిడెంట్ జోన్లను గుర్తించి ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

–మైలారం జంగయ్య, రంగాపూర్

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం : గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాచకొండ, తుంబావి, కడిలబావి, వెంకబావితండాలలో రూ.1.35 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం రాచకొండలో ప్రాచీన శివాలయం అభివృద్ధి పనులను, తుంబాయితండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం దుబ్బల గ్రామంలో సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గుత్త ప్రేమ్‌చందర్‌రెడ్డి, వెంకటేశం, ఎంపీటీసీ శివరాత్రి కవిత, సాగర్, మన్నే ఇంద్రసేనారెడ్డి, పాండురంగం, పల్లె గోవర్ధన్ రెడ్డి, కత్తుల లక్ష్మయ్య, సింగం కృష్ణ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి



నగదు పురస్కారం పొందిన విద్యార్థులతో మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్ : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు డి.అక్షిత, దేవశ్రీ, చరణ్‌తేజ్‌లను గురువారం ఘనంగా సన్మానించారు. ఒక్కో విద్యార్థికి పాఠశాల యాజమాన్యం సమకూర్చిన రూ. 25వేల చొప్పున నగదు పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చదివాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, అధ్యాపకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : పాత నియోజకవర్గ కేంద్రమైన రామన్నపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మార్నింగ్‌వాక్‌లో భాగంగా 3,4,5,6వార్డుల్లో ఆయన పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతర్గత రహదారులకు అడ్డంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను మార్చాలని విద్యుత్‌శాఖ అధికారులను, పారిశుద్ధ్యంతోపాటు మంచినీటి సరఫరాను మెరుగు పరచాలని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ రామన్నపేట అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో రూ. 2.70కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించినట్లు తెలిపారు. రూ. 35లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో సీసీరోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రూ8.50కోట్లతో చేపట్టే చిట్యాల–భువనగిరిరోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం కోసం రూ. కోటి మంజూరైనట్లు తెలిపారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి ఖదీర్, లైన్ ఇన్‌స్పెక్టర్ నటరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గుత్తా నర్సిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షుడు పోతరాజు సాయి, ఉపసర్పంచ్ పాడిచేటి కిషన్, వార్డుసభ్యులు బాలగోని శివ, బడుగు రఘు, బలరాం, రాములు, రమేష్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, నాజర్,మీర్జా ఇనాయతుల్లాబేగ్, అస్లాం బేగ్, రాము, లక్ష్మన్, అంజయ్య, కల్లూరి నరేష్, సమ్మయ్య, కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

పదవ తరగతి పరీక్షల్లో 10జీపీఏ సాధించిన క్రిష్ణవేణి హైస్కూల్‌కు చెందిన కనుతాల సాయిశ్రీని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభినందించారు. శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు గుత్తా నర్సింహారెడ్డి, కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, డైరెక్టర్ ఎండీ ఊట్కూరి నర్సింహ, అజీమొద్దిన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళీ, నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌ను జయప్రదం చేయాలి



భువనగిరి : మాట్లాడుతున్న ఎంపీపీ నిర్మల



ఆత్మకూర్(ఎం) : మాట్లాడుతున్న ఎంపీపీ

భువనగిరి : ఈ నెల 16,17వ తేదీల్లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ కప్ మండల స్థాయి పోటీలను జయప్రదం చేయాలని ఎంపీపీ నరాల నిర్మల తెలిపారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆసక్తి గల యువతి, యువకులు ఈ నెల 15వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు బాలకిషన్ సెల్ నంబర్ 9848076876ను, మున్సిపాలిటీ పరిధిలో సీనియర్ అసిస్టెంట్ సెల్ నంబర్ 9966199333 సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, రూరల్ ఎస్సై దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 16, 17తేదీల్లో సీఎం కేసీఆర్ కప్ నిర్వహించనున్నట్లు ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. సీఎం కప్‌లో భాగంగా ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల యువకులు ఈ నెల 15లోపు 9908948386 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, ఎస్ఐ నాగరాజు, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

గుండాల : సీఎం కప్‌ను జయప్రదం చేయాలని ఎంపీపీ తాండ్ర అమరావతి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 16, 17 తేదీలలో మండల స్థాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సీఎం కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుశీల, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, పీఈటీలు అట్ల నర్సిరెడ్డి, అమర్, మహేష్, ఆర్ఐ వెంకటేశ్వర్లు, దుర్గయ్య, సైదులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : సీఎం కప్ పోటీలను జయప్రదం చేయాలని ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం కప్ క్రీడా పోటీలను మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే వారు ఈ నెల 14వ రకు తమ పేర్లను మండల పరిషత్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

కొనపురి రాములుకు నివాళి



వలిగొండ : కొనపురి రాములు స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : కొనపురి రాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు కొనపురి రాములు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంకట్ రెడ్డి,సురకంటి వెంకట్ రెడ్డి, కూనపురి కవిత, స్వర్ణలత , మొగుళ్ల శ్రీనివాస్, డేగల పాండరి, ఎమ్మె లింగ స్వామి, నక్కల చిరంజీవి, మాద శంకర్, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కొనపురి రాములు వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డమోని చంద్రం యాదవ్, చిలువేలు బాల నరసింహ, మట్ట సుదర్శన్ గౌడ్, సిర్పంగి వెంకటేష్, వేముల సుమన్ గౌడ్, సిల్వేరు శేఖర్, పరమేష్, మానిపాటి సంపత్, వరికుప్పల సత్తయ్య, నాగేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన బూడిద రామక్క ఇటీవల మృతి చెందింది. గురువారం మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి రూ.5వేలు అందజేశారు. అదేవిధంగా బీర్ల ఫౌండేషన్ తరపున 50కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు బూడిద రాములు, బాష, అంజయ్య, సోములు, వెంకటేష్, శ్రీను, మోత్కుపల్లి బిక్షపతి, లక్ష్మీ, గోపి నాగరాజు, బూడిద భాస్కర్, బూడిద మధు, బూడిద శ్రీను, రాములు, ప్రశాంత్, బుగ్గ కనకరాజు, నర్సింహ, నవీన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



భువనగిరిటౌన్ : సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి



మోత్కూరు : వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



రామన్నపేట : సమ్మెకు మద్దతు తెలుపుతున్న కక్కిరేణి గ్రామ యువకులు

భువనగిరిటౌన్ : జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో వద్ద పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న దీక్షకు గురువారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపులు చేస్తుందన్నారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేసి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సమ్మెకు జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎడగడ్ల సుధాకర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె. రాజు, వీసం నరేందర్, రామకృష్ణారెడ్డి, మల్లేష్, స్వరూప, నవనీత, గణేష్, శ్రీనివాస్, రజిత, భాగ్యలక్ష్మి, సుధాకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రొబేషనరీ పిరియడ్ ముగిసినందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, దడిపల్లి ప్రభాకర్, వెండి యాదగిరి, చింతకింది సోమరాజ్, గంగయ్య, సైదులు పాల్గొన్నారు.

రామన్నపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మండలంలోని కక్కిరేణి గ్రామ యువకులు సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రతను కల్పించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామ పంచాయతీ వద్ద నిరసనను వ్యక్తం చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో వార్డుసభ్యుడు వేముల సైదులు, యువకులు నల్ల యాదయ్య, కన్నెబోయిన నరేష్, సవీను, చంద్రశేఖర్, పి.జయప్రకాష్, మర్రి నరేష్, శివకుమార్, నవీన్, మేడబోయిన మల్లికార్జున్, సీహెచ్ నరేష్, చిల్ల వినయ్, మాంద్ర సింహాద్రి, చింతల నరేందర్, మారయ్య పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి సమ ప్రాధాన్యం



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి : సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో ఎస్‌జీఎఫ్ నిధులు రూ. 20 లక్షలతో చేపట్టనున్న ఆ సంఘం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం, విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘాలు పరస్పర సహకారంతో అభివృద్ధి సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, కౌన్సిలర్ లక్ష్మీసతీష్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ ఉపేంద్రచారి, నాయకులు రఘునాథ్, కుందారపు కృష్ణాచారి, సుదర్శనచారి, నరేంద్రచారి, బాలాచారి, నాగాచారి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని మహ్మదాబాద్ గ్రామ పరిధిలోని గుడిగుట్ట దేవాలయంలో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారం కనులపండువగా నిర్వహించారు. విఘ్నేశ్వర పూజ నిర్వహించి, పూర్ణహుతి చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ గుత్త ఉమాదేవి–ప్రేంచందర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెపల్లి సునీత, ప్రముఖ్‌రెడ్డి, మాధురి, సమరసింహారెడ్డి, జక్కడి జంగారెడ్డి, భానుమతి, వెంకటేశం, సుర్వి యాదయ్య, కత్తుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల సంఘం ఉపాధ్యక్షుడిగా లక్ష్మణాచారి

భువనగిరిటౌన్ : సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లక్ష్మణాచారిని నియమిస్తూ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మీనగ గోపి గురువారం నియామక పత్రం అందజేశారు. లక్ష్మణాచారిని కాచరాజు జయప్రకాశ్‌రావు,వెంకటేష్, నరేందర్, శ్రీనివాస్ అభినందించారు.

ఎస్ఐ అనిల్‌ను సర్వీస్ నుంచి తొలగించాలి

భువనగిరిటౌన్ : ముస్లిం విద్యార్థినిని అసభ్యకర పదజాలంతో దూషించిన జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్‌ను సర్వీస్ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆబేద్ అలీ, సలావుద్దీన్, ఇంతియాజ్, ముజీబ్, ఇస్తియాక్, బుర్హాన్, మునీర్, వాహేద్, షానూర్,రషీద్,మగ్బూల్ నేహాల్,సమీర్, జకేర్,ముజాహిద్, వసీమ్ అతహర్ పాల్గొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ లాయిఖ్ అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



నిరసన తెలుపుతున్న ముస్లిం జేఏసీ నాయకులు

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న గ్రామస్తులు

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపకు గురువారం భూమి పూజ నిర్వహించారు. బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రామ్‌మోహన్‌శర్మ , మాజీ సర్పంచ్ వీసం రాజయ్య, నుచ్చు రమేష్, చంద్రరెడ్డి, ఐలయ్య, ఎరుకల వెంకటేష్‌గౌడ్, చంద్రయ్య, మల్లేశ్, కేతమ్మ, క్రిష్ణ, బాలయ్య, కారోబార్ స్వామి, కొండల్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కంఠమహేశ్వరుడి కల్యాణ మహోత్సవం

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామంలో కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, ఈరగాని శ్రీనివాస్‌గౌడ్, శెవ్వ నవీన్‌గౌడ్, సీస రాజు, గణేష్, మల్లేష్, తండ బాల రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

ధ్వజ స్తంభం ఏర్పాటుకు విరాళం

భువనగిరి : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో శ్రీ పూర్ణగిరి లక్ష్మీనర్సింహా స్వామి దేవస్థానం ధ్వజస్తంభం ఏర్పాటుకు రావి సురేందర్‌రెడ్డి రూ. 2.51 లక్షల విరాళాన్ని అందజేశారు. గురువారం ధ్వజస్తంభం ఏర్పాటుకు కావాల్సిన నారా వేపచెట్టు కోసం అటవీ శాఖ అధికారులకు రూ. 2.51 లక్షల చలానాను చెల్లించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లంల జంగయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, నాయకులు రమేష్, నరసింహ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి..

మోటకొండూర్: మండలంలోని చామాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న మాతమ్మ ఆలయ నిర్మాణానికి గురువారం బీజేపీ రాష్ట్ర నాయకుడు రూ. 20వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుడి వద్దకు వచ్చిన సుదగాని హరిశంకర్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గీతశ్రీశైలం, గంగాపురం అంజయ్య, శ్రీధర్‌రెడ్డి, మోటె మల్లేష్, యాస కృష్ణ, సుల్తాన్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ రైతుబంధు సమితి కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవాన్ని గురువారం నిర్వహించారు. అధ్యక్షుడిగా బోయిని లింగస్వామి, సభ్యులుగా పి.నర్సింహ, ఏ.సంజీవ, బి.ప్రభాకర్‌రెడ్డి, ఆగయ్య, యాదయ్య, గోవర్ధన్, నర్సింహ, సంజీవ, కృష్ణ, పాపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జంగమ్మ, అనిత, వెంకట్‌రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ శ్రీనివాస్, ఏట ముత్యాల నాగరాజు, ఏఈఓ శ్రావ్య, ఉపసర్పంచ్ కృష్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ దొడి బాలరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నిరంజన్ పాల్గొన్నారు.

కరాటే అకాడమి ప్రారంభం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కరాటే అండ్ జిమ్నాస్టిక్స్ అకాడమీని గురువారం ట్రైనీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా షాటోకాన్ ఆధ్వర్యంలో అకాడమీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, వెంకట్ రెడ్డి, జాన్, సుదర్శన్, నర్సింహాచారి, నగేష్, నిఖిల్, సాగర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



అకాడమీని ప్రారంభిస్తున్న ట్రైనీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి